మేకార్తి దినపత్రిక
PRGI NO: TGTEL/25/A2356

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


సోమవారం 27-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :52 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# జీఎస్టీ మార్పులు



## అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి: ప్రధాని మోదీ

- ఈ కేఫ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ (భోజనం) తినవచ్చు.
- ఒక కిలో వ్యర్థాలు ఇస్తే - లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు.
- అర కిలో వ్యర్థాలు ఇస్తే - అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) ఇస్తారు.
- ఈ కేఫ్‌ను అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది.



జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సారి సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని వెల్లడించారు.

“ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోంది. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే.. లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అర కిలో ఇస్తే.. అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది” అని ప్రధాని అభినందించారు.

కుమురం భీమ్‌కు ప్రధాని నివాళి..

తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్‌కు ప్రధాని మోదీ నివాళి అర్పించారు. నిజాం పాలనపై ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. “భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని మార్గాలను వాడారు. ఆ సమయంలో హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను సీజ్ చేశారు.

పేజి 2లో

# మరో స్లీపర్ బస్సులో మంటలు..

## ప్రయాణికులు సురక్షితం



ఆగ్రా–లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై మరో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. దిల్లీ నుంచి లఖ్‌నవూ మీదుగా గోండా ప్రాంతానికి వెళ్తున్న ఏసీ స్లీపర్ బస్సులో రెవ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున 4:45 గంటల ప్రాంతంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

పేజి 2లో

# ‘అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే..’

## వైద్యురాలి ఆత్మహత్యపై రాహుల్ ఆవేదన



ఓ ఎస్సై తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ.. మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో ఓ వైద్యురాలు ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. మహారాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే.. బాధితులు ఇక న్యాయాన్ని ఎలా ఆశిస్తారని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే దారుణాలకు పాల్పడితే వారు ఇంకెవరిని ఆశ్రయిస్తారని ప్రశ్నించారు.

పేజి 2లో

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక..

## సీఎం రేవంత్ ప్రచారం.. షెడ్యూల్ ఇదే




- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు.
- ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి టూర్ షెడ్యూల్ ఖరారైంది.

2లో

# మొంథా తుపాను..

## తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి: సీఎం చంద్రబాబు





మొంథా తుపానును ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తుపాను పరిస్థితులపై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు చేపట్టాలన్నారు.

“రాష్ట్రవ్యాప్తంగా 27 వేల సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశాం. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.

పేజి 2లో

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులకు తెలంగాణ భవన్‌లో సన్మానం



2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్రసమితి కథ పరిసమాప్తం: తుమ్మల

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్ర సమితి కథ పరిసమాప్తం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ఈ ఉపఎన్నికలో ప్రజలు చారిత్రక తీర్పు ఇవ్వాలని ఆయన కోరారు.



2లో

# దేశ రక్షణ ఎంత ముఖ్యమో..

## రైతు రక్షణ కూడా అంతే ముఖ్యం: వెంకయ్యనాయుడు



2లో

హైదరాబాద్: దేశ రక్షణ ఎంత ముఖ్యమో.. రైతు రక్షణ కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.

# కోస్తా జిల్లాలపై మొంథా తుపాను ఎఫెక్ట్:

## హెూం మంత్రి అనిత

అమరావతి: మొంథా తుపాను 28న అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెప్పినట్లు ఏపీ హెూం మంత్రి అనిత తెలిపారు. దీనిపై గత నాలుగు రోజులుగా సీఎం చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారన్నారు. తుపాను నేపథ్యంలో అప్రమత్తతపై విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.



2లో

# సంపాదకీయం

## తలంటిన రేవంత్ మంత్రులు షాక్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మండుతోంది. గురువారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి తనలోని ఆవేదనను, ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. సమావేశం ముగిశాక అధికారులను బయటకు పంపించి... గంటకు పైగా మంత్రులకు ఆయన తలంటారు. దాదాపు రెండేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తాను ఎంత శ్రమించిందీ, ఎంత రిస్కు తీసుకున్నదీ వివరిస్తూ ఇటీవల పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరినీ కలుపుకొని వెళ్లాలన్న ఉద్దేశంతో మంత్రులందరికీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పటికీ బాధ్యత తీసుకోవడానికి ఒక్కరు కూడా ముందుకు రావడంలేదని ఆక్షేపించారు. రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ధీటుగా ఎదుర్కోడానికి చొరవ తీసుకోకపోగా, ముఖ్యమంత్రిగా తనను ఫెయిల్యూర్‌గా ముద్రవేయడానికి ప్రయత్నాలు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో మంత్రిని పేరు పెట్టి పిలిచి 'మీకు ఏం తక్కువ చేశానని ఇలా ప్రవర్తిస్తున్నారు?' అని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని, అనుభవరాహిత్యంతో పార్టీని రేవంత్‌రెడ్డి నాశనం చేస్తున్నారని, పార్టీకి అనాదిగా ఓటు బ్యాంకుగా ఉన్న రెడ్డి, దళితులను దూరం చేసుకున్నారని, బీసీ రిజర్వేషన్లు అంటూ పార్టీకి నష్టం చేశారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించినట్టుగా చేస్తున్న ప్రచారంపై రేవంత్ మండిపడ్డారు. ఈ విషయమై తాను ఆరా తీయగా ఖర్గే అలాంటి వ్యాఖ్యలు చేయలేదని రూఢీ అయిందని, అయినా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ చిరాకుపడ్డారు. "నా రెక్కల కష్టంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాను. ఆ క్రమంలో ఎన్నో కష్టాలు పడ్డాను. ఎన్నికల సందర్భంగా ఎంతో రిస్కు తీసుకొని కోట్లు అప్పు చేసి పార్టీ అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేశాను. ప్రస్తుత ఎమ్మెల్యేల గెలుపుకోసం కాలికి బలపం కట్టుకొని తిరిగాను. కాంగ్రెస్ గెలుపుకోసం నా అంతగా కష్టపడిన మరొకరి పేరు చెప్పండి?" అని రేవంత్‌రెడ్డి సహచర మంత్రులను నిలదీశారు. మంత్రులు తరచుగా కీచులాడుకోవడం వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పుడు నాలో సహనం నశించింది. ఏదైతే అదవుతుంది. ఇకపై నేను తెగింపుతో వ్యవహరిస్తాను. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యం. హద్దు మీరిపోతున్న మంత్రులపై చర్య తీసుకోవడానికి కూడా వెనుకాడను" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ఖర్గే నన్ను ఉద్దేశించి అనని మాటలను కూడా అన్నట్టుగా ప్రచారం జరుగుతున్నా మంత్రులు మౌనంగా ఉండటం ఏమిటి? నా ప్రతిష్ఠ దెబ్బతింటే ఆ ప్రభావం పార్టీపై పడదా? నేను ఒక ముఖ్యమంత్రిని అని విస్మరించి ఇష్టారీతిన మాట్లాడటం ఏమిటి? నా సహనానికి కూడా హద్దుంటుంది. బద్నాం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేను. నేనేమిటో రుజువు చేసుకొనే సమయం ఆసన్నమైంది. మీ అందరికీ చెప్పాల్సింది చెప్పాను. ఇకపై నేను ఏ నిర్ణయం తీసుకున్నా మీరు బాధపడి ప్రయోజనం ఉండదు. జరుగుతున్నదంతా పార్టీ అధిష్ఠానానికి నివేదిస్తా" అని రేవంత్ స్పష్టం చేశారు. "నన్ను ఫెయిల్యూర్ ముఖ్యమంత్రిగా చిత్రీకరించడానికి జరుగుతున్న కుట్రను ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు. త్వరలోనే అన్నింటికీ ముగింపు పలికిస్తా" అని కూడా హెచ్చరించారు. "పీసీసీ అధ్యక్షుడు కూడా ముఖ్యమంత్రితో సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించడం ఏమిటి? ఎవరికి వారు సొంతంగా ప్రకటనలు చేసుకుంటూ పోతే ముఖ్యమంత్రిగా నా పరిస్థితి ఏమిటి? వివిధ స్థాయిలలో సమన్వయం లేకపోతే ఎలా?" అని కూడా రేవంత్ నిలదీసినట్టు తెలిసింది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ స్థాయిలో తలంటుతారని ఊహించని మంత్రులు ఒకింత షాక్‌కు గురయ్యారు. ఆయన ఆగ్రహంగా ఉన్నారని గ్రహించిన కొండా సురేఖ విలేకరుల సమావేశంలో తన కుమార్తె వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలను ఉద్దేశించి... "సీనియర్లుగా మిమ్మల్ని ఎంతో గౌరవించాను. నాతో సమానంగా గుర్తించి ప్రభుత్వంలో పెద్దపీట వేశాను. ఇంకేం చేయాలి?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సీనియర్లు, జూనియర్లు అన్న తేడా లేకుండా అందరికీ ఆయన క్లాస్ తీసుకున్నారు. రేవంత్‌రెడ్డిలో ఈ మార్పు చూసి మంత్రులు అవాక్కయ్యారు. ఆయనలో ఆవేదన, ఆవేశం కట్టలు తెంచుకోవడానికి కారణం లేకపోలేదు. పార్టీ పైన, ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పట్టులేదని ప్రజలు అభిప్రాయపడేలా ఇటీవలి కాలంలో కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ అన్న ప్రచారం చాప కింద నీరులా సాగుతోంది. ప్రభుత్వపరంగా తీసుకుంటున్న నిర్ణయాల విషయంలో కూడా మంత్రులు తమకు సంబంధం లేదన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు. అనుభవరాహిత్యంతో రేవంత్‌రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని కూడా ప్రచారం చేస్తున్నారట! కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విధంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం మొదలెట్టారు. అదే సందర్భంలో మంత్రుల మధ్య కీచులాటలు బహిర్గతం అయ్యాయి. మంత్రులు బాహాటంగా విమర్శించుకున్నారు. ఈ దశలోనే మంత్రి కొండా సురేఖ కుమార్తె ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దారుణంగా దూషించారు. ముఖ్యమంత్రి అన్న గౌరవం కూడా లేకుండా ఆ అమ్మాయి అలా మాట్లాడటంతో రేవంత్‌రెడ్డికి సహజంగానే బాధ కలిగింది.

**'మునుపటి' కాంగ్రెస్**

కాంగ్రెస్ రాజకీయాలు ఒకప్పుడు ఇలాగే ఉండేవి. కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయి దాదాపు మూడు దశాబ్దాలు అవుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు మూగబోయాయి. తెలుగునాట ప్రాంతీయ పార్టీలు బలపడటంతో ప్రజలు కూడా కాంగ్రెస్ మార్కు రాజకీయాలను మరచిపోయారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు రుచించడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం వ్యాప్తిచెందుతోంది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అన్న వాస్తవాన్ని విస్మరించి ఎవరు పడితే వారు ఏది పడితే అది మాట్లాడుతుండటంతో జనంలో ఆయన పలుచన అవుతున్నారు. దీని ప్రభావం సహజంగానే పార్టీపై కూడా పడుతోంది. 1995 నుంచి నేటి వరకు ఒంటి చేత్తో పార్టీని, ప్రభుత్వాన్ని నడిపిన, నడుపుతున్న చంద్రబాబు... ఇంకా కేసీఆర్, జగన్‌రెడ్డి, దివంగత రాజశేఖరరెడ్డిని చూసిన ప్రజలు రేవంత్‌రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ వ్యవహరించాలనీ ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటోంది. ముఖ్యమంత్రిని దూషించిన వారిపై కూడా చర్య తీసుకోలేని పరిస్థితి ఉండటం ఏమిటి? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది. చర్య తీసుకోకపోగా మంత్రి కొండా సురేఖ దంపతులను ముఖ్యమంత్రి నివాసానికి తీసుకెళ్లి చర్చలు జరపడం ఏమిటి? దీనివల్ల ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారు? సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చుకున్నారన్న అభిప్రాయం ప్రజల్లో సహజంగానే ఏర్పడింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్లకు కూడా నేరుగా ఫోన్లు చేస్తూ కనీస మర్యాద ఇవ్వకుండా ఇతర శాఖలకు సంబంధించిన అంశాలలో ఆదేశాలు జారీచేస్తున్నారు. కొంతమంది మంత్రులు మహిళా అధికారులను ఇళ్లకు పిలిపించుకుంటున్నారు. రాష్ట్రానికి ఒక్కరే ముఖ్యమంత్రిగా ఉంటారన్న వాస్తవాన్ని విస్మరించి ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించుకోవడాన్ని అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీస ప్రజాదరణ లేని వాళ్లు సైతం తాము కాంగ్రెస్ పార్టీలో సీనియర్లం అని డాంబికాలు పోతూ రేవంత్‌రెడ్డిని జూనియర్ అని కించపరుస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి ప్రయత్నించినప్పుడే పార్టీ ప్రతిష్ఠ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుందన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి వ్యవహరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులను కట్టడి చేయలేకపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడింది. మరోవైపు ప్రభుత్వం వద్ద నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది.

**కలిసిరాని నిర్ణయాలు...**

## కోస్తా జిల్లాలపై మొంథా తుపాను ఎఫెక్ట్:

మొదటి పేజీ తరువాయి

100కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

భారీ హోర్డింగ్‌లను ముందుగానే తొలగిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సాధ్యమైనంత వరకు ఆస్తినష్టం తగ్గించే విధంగా చూస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ తుపాను సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. కోస్తా జిల్లాలన్నింటిపైనా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కాకినాడ పరిధిలోని 6 మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ప్రజలను తరలించేందుకు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**అధికారులంతా అందుబాటులో ఉండాలి: అనగాని**

మొంథా తుపాను దృష్ట్యా రెవెన్యూ అధికారులను మంత్రి అనగాని సత్యప్రసాద్ అప్రమత్తం చేశారు. నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. తుపాను నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆర్ మహేశ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో 90 కి.మీ పరిధిలో సముద్రతీర ప్రాంతం ఉందని ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక వాచ్‌పాయింట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించుతున్నామన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28, 29 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించినట్లు చెప్పారు.

**అప్రమత్తమైన కాకినాడ యంత్రాంగం**

మరోవైపు దూసుకొస్తున్న మొంథా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కాకినాడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో తీర ప్రాంత గ్రామాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో స్థానికులతో అధికారులు సమావేశం నిర్వహించారు. కాకినాడ ఆర్డీవో మధుబాబు, పిఠాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీడీ చైత్ర వర్షిణి ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, బోట్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని కోరారు. మండలంలో 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తీర ప్రాంత వాసులను ఆయా పునరావాస కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్డీవో మల్లిబాబు అధికారులతో చర్చించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్రసమితి కథ పరిసమాప్తం: తుమ్మల

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో మంత్రి తుమ్మల ప్రచారం నిర్వహించారు. భారత రాష్ట్రసమితి పాలనలో విధ్వంసం జరిగిందని, ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ కుయుక్తులను తిప్పికొట్టాలని తుమ్మల పిలుపునిచ్చారు. మినీ ఇండియా లాంటి హైదరాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి విజనరీగా పని చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ఓటర్లంతా సీఎంకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుడిగా, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తుమ్మల తెలిపారు.

## మూడో ప్రపంచ తెలుగు మహాసభలు.. జస్టిస్ ఎన్వీ రమణకు ఆహ్వానం



హైదరాబాద్: ఆంధ్ర సారస్వత పరిషత్ - ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మూడో ప్రపంచ తెలుగు మహాసభలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ భారత సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు ఆహ్వానం అందజేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆయన్ను డా. గజల్ శ్రీనివాస్, మా శర్మ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు గుంటూరులోని అమరావతి శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం (హైవే)లో నందమూరి తారకరామారావు వేదికపై ప్రపంచ మూడో తెలుగు మహాసభలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జనవరి 4వ తేదీన ఉదయం నిర్వహించే 'తెలుగు వైభవ సభ'కు జస్టిస్ ఎన్వీ రమణను ముఖ్య అతిథిగా ఆహ్వానించగా.. తమ ఆహ్వానానికి ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఫీజు బకాయిలు చెల్లించకపోతే నవంబరు 3 నుంచి కళాశాలలు బంద్: రమేశ్‌బాబు




హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు నవంబరు 3 నుంచి బంద్ పాటిస్తామని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమన్నారు. రూ.1200 కోట్ల బకాయిలు చెల్లిస్తామని కేవలం రూ.300 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

"మంత్రులు మాకు సహకరించడం లేదు. నవంబరు 1 లోపు రూ.900 కోట్లు విడుదల చేయాలి. మిగిలిన బకాయిలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. నవంబరు 1న రూ.900 కోట్లు విడుదల చేయకపోతే.. 3 నుంచి నిరవధిక బంద్ చేస్తాం. నవంబరు 10వ తేదీ లోపు 2లక్షల మందితో సమావేశం నిర్వహిస్తాం. ప్రభుత్వ వైఖరికి అనుగుణంగా మా నిరసన కార్యక్రమాలు ఉంటాయి. ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు అడిగినప్పుడే ప్రభుత్వ విచారణలు ఉండకూడదు. వాళ్ల స్వార్థం కోసం మమ్మల్ని భయపెడితే ఊరుకోం. ఒక్క పోలీసును కూడా కాలేజీలోకి అనుమతించం" అని వివరించారు.

## జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడ్డాడు.
అతడి పేరు చెప్పబోయే ముందు.. ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నాటి రోజుల్లో నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే. కానీ, ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అతడిని మట్టుబెట్టాడు. అరెస్టును తప్పించుకొన్నాడు. అక్కడి నుంచి అతడు అస్సాం చేరుకొన్నాడు. ఆ యువ వీరుడి పేరు కుమురం భీం. ఆయన జయంతిని అక్టోబర్ 22న నిర్వహించారు. కేవలం 40 ఏళ్లే బతికినా.. ప్రజలపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నాను" అని మోదీ అన్నారు.

## మరో స్లీపర్ బస్సులో మంటలు..

మొదటి పేజీ తరువాయి

వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని..మంటలు ఆర్పివేశారు. బస్సులో ఉన్న దాదాపు 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనంలోని మిగిలిన భాగాలకు వ్యాపించినట్లు డ్రైవర్ జగత్ సింగ్ తెలిపాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న ప్రైవేటు బస్సు యాజమాన్యం ప్రయాణికులకు మరోబస్సును ఏర్పాటు చేసింది. బస్సుకు మంటలు అంటుకోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## 'అధికారులే నేరస్థులను రక్షిస్తుంటే..'

మొదటి పేజీ తరువాయి

వైద్యురాలి ఆత్మహత్య ను ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు. న్యాయంకోసం పోరాటంలో మృతురాలి కుటుంబసభ్యులకు తాము మద్దతుగా నిలబడతామన్నారు.

వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు, అధికారులు, ఎంపీ వైద్యురాలిని బెదిరించడం వంటి చర్యలు అక్కడి ప్రభుత్వ వ్యవస్థలోని అవినీతికి నిదర్శమని రాహుల్ అన్నారు. అటువంటి నేరస్థులు పెట్టిన హింసలకు వైద్యురాలు బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపాతో సంబంధమున్న కొందరు వ్యక్తులు కూడా అవినీతికి పాల్పడాలని వైద్యురాలిని బెదిరించారన్నారు.

ఆత్మహత్యకు ముందు 26 ఏళ్ల వైద్యురాలు రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు శనివారం నిందితులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రశాంత్ బంకర్, ఎస్సై గోపాల్ బదానేలను అరెస్టు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు, బాధితురాలు ఇద్దరూ బంధువులేనని దర్యాప్తులో తేలిందని అధికారి ఒకరు తెలిపారు. ఎంపీపై ఆమె చేసిన ఆరోపణలపై విచారణ కొనససాగుతోందన్నారు. కాగా ఈ ఆత్మహత్య మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## మొంథా తుపాను.. తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశాం. రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, 757 క్రేన్లు అందుబాటులో ఉంచాం. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలి. తుపాను తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించాలి. డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టాలి. బోట్లను సముద్రంలోకి వెళ్లనివ్వరాదు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపాలి. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## దేశ రక్షణ ఎంత ముఖ్యమో..

### రైతు రక్షణ కూడా అంతే ముఖ్యం: వెంకయ్యనాయుడు

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయం, అనుబంధరంగాల్లో రాణిస్తున్న వారికి రైతు నేస్తం పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ఈ దేశంలో 58శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపైన ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు. రైతులకు చేదోడుగా, తన వంతు కర్తవ్యంగా రెండు దశాబ్దాలకు పైగా 'రైతు నేస్తం' మాసపత్రిక ద్వారా సేవలందిస్తున్న యడ్లపల్లి వెంకటేశ్వరరావును వెంకయ్యనాయుడు అభినందించారు.

"జీవితంలో ఇతరుల కోసం పనిచేసే వారే అన్నదాతలు. దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలను ఎప్పుడూ మర్చిపోకూడదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. అప్పుడే వ్యవసాయం నిలబడుతుంది. రైతు శ్రమకు సరైన న్యాయం జరిగే విధంగా మన వ్యవస్థలో మార్పులు తేవాల్సిన అవసరముంది" అని వెంకయ్య నాయుడు అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులకు తెలంగాణ భవన్‌లో సన్మానం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేసీఆర్ తెలంగాణలో 204 మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేశారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జహీరాబాద్ పరిధిలో ఉన్న మైనారిటీ గురుకులాల నుంచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులకు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన సన్మానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,022 గురుకులాలను కేసీఆర్ ఏర్పాటు చేశారని, నేడు వాటి నుంచి ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లుగా తయారవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 34 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని, కేవలం జహీరాబాద్ నుంచే 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో ఫలితాలు ఎంతో గొప్పగా ఉన్నాయనడానికి ఈ 16 మంది విద్యార్థులే నిదర్శనమని కేటీఆర్ అన్నారు.

## ఈ నెల 27న ఈసీ ప్రెస్‌మీట్.. దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!

బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.

'ఎస్ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజను కొనాల్సిందే

**- సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయక రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**-అకాల వర్షాలకు ధాన్యం తడిచి అరిగోస పడుతున్న రైతులు**



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిద్దిపేట టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్**

హరీష్ రావు సూచన మేరకు మార్కెట్ ను సందర్శించి రైతు లతో మాట్లాడిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డిఅధైర్య పడొద్దు హరీష్ రావు బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.నిన్న మొన్న కురిసిన వర్షాలకు సిద్దిపేట మార్కెట్ లో ధాన్యం తడిచి రైతు లు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సూచన మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి మార్కెట్ యార్డ్ ను సందర్శించి దాన్యాన్ని పరిశీలించారు, రైతు లతో మాట్లాడారు సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక రైతు లను ఇబ్బందులు గురి చేసిందన్నారు ఇప్పటికే రైతు లు తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్ట పోతున్నారని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం, హరీష్ రావు ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు రాలేదు అని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అకాల వర్షాలు పడి నేడు ధాన్యం తడిచి రైతు లు అరిగోస పడుతున్నారు అని వెంటనే కొనుగోలు చేయాలని ప్రతి గింజ కొనాల్సిందే అని డిమాండ్ చేసారు మార్కుఫెడ్ అధికారులతో మాట్లాడి వేంటనే కొనుగోలు చేయాలనీ చెప్పారు రైతు లతో మాట్లాడారు అధైర్య పడొద్దని మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్ ఎస్ పార్టీ అండగ ఉంటుందని ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుక రావాలని సంప్రదించాలని రైతు లను కోరారు.వెంటనే హరీష్ రావు తెలియజేసి అధికారులతో మాట్లాడుతమని చెప్పారు.

# శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం భవనములో

**-రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం మున్నూరు కాపు కుటుంబ సభ్యత్వం నమోదు కార్య క్రమం కోసం**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 వేములవాడ**

మరియు జిల్లా కమిటీ అనుబంధ సంఘాలు ఏర్పాటు కోసం జిల్లా మండల ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న %ణతీ% కొండ దేవయ్య పటేల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య పటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొంశెట్టి శంకర్ పటేల్ మున్నూరు కాపు జాతీయ అధికార ప్రతినిధి చిలుక రమేష్ పటేల్ వేములవాడ పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్ పటేల్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ మారం కుమార్ పటేల్ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ నామాల పోశెట్టి పటేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ పటేల్ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు పటేల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య పటేల్ స్టేట్ మహిళా సంఘం జాయింట్ సెక్రటరీ బొమ్మ భాగ్యలక్ష్మి పటేల్ స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ న్యూజెట్టి వాణి పటేల్ ద్వారక శ్రీదేవి స్టేట్ సెక్రటరీ ముప్పిడి సునంద జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ కొండా పావని జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పుల్కం ఇందిర సెక్రటరీ బొందిల వనజ పట్టణ మండల రూరల్ అర్బన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ త్వరలో తెలంగాణ రాష్ట వ్యాప్తంగా మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం భవనములో రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం మున్నూరు కాపు కుటుంబ సభ్యత్వం నమోదు కార్య క్రమం కోసం మరియు జిల్లా కమిటీ అనుబంధ సంఘాలు ఏర్పాటు కోసం జిల్లా మండల ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న ణతీ కొండ దేవయ్య పటేల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య పటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొంశెట్టి శంకర్ పటేల్ మున్నూరు కాపు జాతీయ అధికార ప్రతినిధి చిలుక రమేష్ పటేల్ వేములవాడ పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్ పటేల్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ మారం కుమార్ పటేల్ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ నామాల పోశెట్టి పటేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ పటేల్ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు పటేల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య పటేల్ స్టేట్ మహిళా సంఘం



జాయింట్ సెక్రటరీ బొమ్మ భాగ్యలక్ష్మి పటేల్ స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ న్యూజెట్టి వాణి పటేల్ ద్వారక శ్రీదేవి స్టేట్ సెక్రటరీ ముప్పిడి సునంద జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ కొండా పావని జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పుల్కం ఇందిర సెక్రటరీ బొందిల వనజ పట్టణ మండల రూరల్ అర్బన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ త్వరలో తెలంగాణ రాష్ట వ్యాప్తంగా మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు

# రేపు (సోమవారం) మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

**-జిల్లాలో A4 మద్యం దుకాణాలు మొత్తం 48**
**-గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు**
**-ఐడీఓసీలో ఏర్పాట్లు**
**-జిల్లా ఎక్సైజ్ అధికారి**

**రాధాకృష్ణారెడ్డి**

జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న 4 మద్యం షాపుల లక్కీ డ్రా రేపు (సోమవారం) ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు లక్కీ డ్రాను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో రేపు సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి తీయనున్నట్లు వివరించారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు.

# మంత్రి వర్గంలో, నామినేటెడ్,రాజకీయ పార్టీ పదవుల్లో బీసీ జనాభా దామాషాన పదవుల కేటాయింపుకై ప్రభుత్వానికి,అఖిలపక్షానికి విజ్ఞప్తి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 ప్రతినిధి**

57.36శాతం ఉన్న బీసీ జనాభన ప్రభుత్వం నామినేటెడ్,పార్టీ పదవులు కేటాయిస్తే,కోర్టుల,కేంద్రం అడ్డు ఉండనందున,42 శాతం పదవులు కేటాయించాలని విజ్ఞప్తి!42 శాతం రిజర్వేషన్ల అమలుకు కోర్టులు,కేంద్రం అడ్డంకులు సరే... ప్రభుత్వ-రాజకీయ పార్టీల పరిధిలో నున్న పదవుల్లో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపుకెవరడ్డు!
పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు
**-బీసీ సాధికారిత సంఘం**

ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకు,ఉభయ సభల్లో అఖిలపక్షం రిజర్వేషన్లను ఆమోదిస్తూ,ఏకగ్రీవంగా తీర్మానం



చేసినప్పటికీ,పంచాయతీ రాజ్ చట్టం 2018 ని,పురపాలక చట్టాన్ని సవరిస్తూ అసెంబ్లీలో రెండవ సారి ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ,స్థానిక ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు మించవద్దని 2011 లో సుప్రీం కోర్టు తీర్పు ఉన్నందున,రిజర్వేషన్ల పరిమితిని సవరిస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీవో 9నీ జారీ చేసి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసినను,రాజ్యాంగ విరుద్ధమని,చట్టవిరుద్ధమైన చర్య అని కోర్టులు అంగీకరించక పోవడం,కేంద్రం ఆమోదం తెలుపక పోవడం,చట్టబద్ధంగా షెడ్యూల్ 9 లో చేర్చక పోవడంతో ఎన్నికలు నిలిచిపోయిన విషయం విధితేమేనని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కోర్టులు,కేంద్రం అడ్డు చెబుతున్నందున రిజర్వేషన్లు అమలు జరగడం లేదని,బీసీలు 57.36 శాతం ఉన్నందున జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ మంత్రి వర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో,వివిధ పార్టీ పదవుల్లో అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను,వివిధ రాజకీయ పార్టీల నేతలను పొలాస నరేందర్ కోరారు.మంత్రివర్గం ఏర్పాటు ,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులను నియమాకం చేసే పూర్తి అధికారం,స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వంకు ఉన్నందున,పార్టీ పదవులను నియమించే అధికారం వివిధ రాజకీయ పార్టీల ఆది నేతలకు ఉన్నందున,బీసీ జనాభా దామాషా ప్రకారం 57.36 శాతం,లేదా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నియమిస్తే, ఏ కోర్టులు, కేంద్రం అడ్డు పడదని ,అడ్డు పడే అధికారం లేనందున భవిష్యత్తో నియమించే పదవుల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వాటాను,కోటాను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను,అఖిలపక్ష నేతలను,వివిధ రాజకీయ పార్టీల అధినేతలను పొలాస నరేందర్ కోరారు.
4

# ఎంజీఎంలో ఘటన.. మంత్రి దామోదర సీరియస్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

వరంగల్ ఎంజీఎంలో ఇద్దరు పిల్లలకు ఒకటే ఆక్సిజన్ సిలిండర్ అమర్చడం,కనీసం బాధ్యత లేకుండా ఆస్పత్రి యాజమాన్యం వ్యవహరించిన తీరుపై వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్ కుమార్ ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. హాస్పిటల్ సిబ్బందిని మొత్తం ప్రక్షాళన చేయడంతో పాటు ఉద్యోగుల వివరాలు,వారి పనితీరుపై నివేదిక ఇవ్వాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు.



# నూతన వధు వరులకు శుభాకాంక్షలు తెలిపిన



**-నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు**
**-ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 ముస్తాబాద్**

ఎండి నవాజ్ నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన దంపతులను శుభాకాంక్షలు తెలిపిన నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు మీడిదొడ్డి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# రేపు (సోమవారం) ప్రజావాణి రద్దు

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో (సోమవారం) ఈ నెల 27 వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరియంల4 మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన లక్కీ డ్రా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు గమనించాలని ఆమె సూచించారు.

# రాజకీయాల్లో తండ్రిని మించిన కుమార్తె కవిత

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 ప్రతినిధి**



కేసీఆర్ తన రాజకీయ ఎదుగుదలకు గండం ఏర్పడిందని తెలియగానే తెలంగాణ ఉద్యమం అందుకున్నారు. అప్పట్లో ఆయనకు ఆదరణ రాలేదు. ఇప్పుడు కవితకు జాగృతి పేరుతో చేస్తున్న రాజకీయాలకు ఎలా ఆదరణ ఉందో.. అప్పట్లో కేసీఆర్‌కూ అంతే ఉంది. అయినా ఆయన మొక్కవోనీ పట్టుదలతో ముందుకెళ్లారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. చివరికి గొప్ప విజయాలు అందుకున్నారు. ఆయన పయనంలో కవిత పాత్ర కూడా ఉంది. ఇప్పుడు కవిత సొంత బాటలో ఉన్నారు. కేసీఆర్ నే గుర్తుకు చేస్తున్నారు. ఆమె రాజకీయంపై అందరూ ట్రోల్ చేస్తున్నప్పటికీ తాను మాత్రం గట్టి పట్టుదలతో ముందుకు వెళు _న్నారు.అమరవీరులకు న్యాయం జరగలేదని చెప్పి .. బీఆర్ఎస్ విశ్వసనీయతపై దెబ్బ!తెలంగాణ కోసం ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు న్యాయం జరగలేదని..క్షమాపణలు చెప్పడం ద్వారా కవిత ఓ రకంగా రాజకీయంగా సంచలనం సృష్టించారు.ఇలా చెప్పడం అంటే.. బీఆర్ఎస్ పార్టీ ఇజ్జత్ తీసేయడమే. తెలంగాణ సాధించలేకపోతే తాను మెడ కోసుకుంటాను కానీ మీరేవరూ ఆవేశపడవద్దని కేసీఆర్ చేసిన రెచ్చగొట్టిన ప్రసంగాల వల్లే ఎక్కువ మంది యువత ప్రాణాలు తీసుకున్నారన్న విమర్శలు ఇతర నేతలు చేస్తూంటారు. వారి ఆత్మహత్యల ఫలితంగా కేసీఆర్

# స్నేహితుల కొరత!

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 26**



ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు స్నేహితుల కొరత ఏర్పడింది. 1960 ప్రాంతంలో ఒక్కక్కరికి 100 మంది స్నేహితులు ఉండేవారట. 1990 లలో ఒక్కొక్కరికి 5 గురు స్నేహితులు ఉండేవారు. ఇప్పుడు ఒక్కరు ఉండటం కూడా గగనమే. దేశంలో 12 జనాభాకు స్నేహితులు లేరని ఒక సర్వేలో తేలింది. స్నేహితులతో ముఖాముఖి గడిపే సమయం గతంలో 1 గంట ఉంటే ప్రస్తుతం 35 నిమిషాలకి పడిపోయింది. మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు. స్నేహితులు లేనివారు రోజుకు 20 సిగరెట్లు తాగినంత స్ట్రెస్ అనుభవిస్తారట. మంచి స్నేహితులు ఉన్నవారిలో బ్లడ్ ప్రెషర్ , గుండె వ్యాధులు తక్కువని పరిశోధనలు తెలుపుతున్నాయి. స్నేహితులు తోడుగా ఉన్నవారు ఆహ్లాదంగా ఉంటారు, వ్యాయామం, క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. వారి సాంగత్యంలో మన రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. కానీ స్నేహితులు ఊరికినే ఏర్పడరు. స్నేహానికి కనీస పరిచయం ఏర్పడాలంటే 40 గంటలు కలసి గడపాలి, ఒక మాదిరి స్నేహం ఏర్పడాలంటే ఇంకో 90 గంటలు, గట్టి స్నేహం ఏర్పడాలంటే ఇంకో 40 గంటలు కావాలట. మన దగ్గర ఇంత సమయం ఉందా ఇప్పుడు.

ఒక సారి మంచి స్నేహం ఏర్పడ్డాక దానిని నిలుపుకోవాలంటే రోజూ కొంత సమయం కేటాయించాలి.మనం పని చేసే ప్రాంతంలో మనం స్నేహం అనుకునేది చాలా వరకు ఉపరితల ముచ్చటే. ఇక ఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు చొప్పదండూ ముచ్చటే.బార్ రెస్టారెంట్ స్నేహాలు మత్తు ఉన్నంత వరకే మొత్తం మీద స్నేహానుభంధాలు తగ్గి పోతున్నాయి.

## జూబ్లీహిల్స్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి



-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-జూబ్లీహిల్స్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని రాష్ట్ర ప్రభుత్వ -విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 హైదరాబాద్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ లోని గుల్షన్ బాగ్,వెంకటేశ్వర కాలనీ, హాస్పిటల్ లైన్,నందనానగర్,శంకర్ లాల్ నగర్ లలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గడప గడప ప్రచారం నిర్వహించారుజూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాత్రమే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన

-వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం




మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26 వేములవాడ

గత రెండు సంవత్సరాల క్రింద పోగొట్టుకున్న ఫోన్ ని స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు

– సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ

గత రెండు సంవత్సరాల క్రితం ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు ఐ ఎం ఈ ఐ నంబర్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది ఈ రోజున ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది

ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.మీరు అమ్మే సెకండ్ హ్యాండ్ ఫోన్లు కూడా ఆమోదం పొందిన షాప్ లలోనే అమ్మాలి లేకపోతే ఎక్కడపడితే అక్కడ అమ్మితే అవి సైబర్ నేరగాళ్ళ చేతులలోకి వెళ్లే అవకాశం వుంది కాబట్టి జాగ్రత్త వహించాలి అని తెలిపారు.

## రెడ్డిగూడెం గ్రామంలో పర్యటించిన : ఎమ్మెల్యే జారే

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణాలు పరిశీలిస్తున్న సమయంలో గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి కీలక సమస్యను తీసుకువచ్చారు. ఇళ్ళ నిర్మాణాలకు ఇసుక కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల పనులు ముందుకు సాగడం లేదని వారు మొరపెట్టుకున్నారు. గ్రామస్తుల విన్నపంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఇసుక సరఫరాలో ఉన్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అంతేకాకుండా గ్రామస్తులు తమ కమ్యూనిటీ హాల్‌కు సీసీ రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే చేయిస్తామని ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా సమస్యల పరిష్కారంపై ఆయన ఇచ్చిన హామీలు, తక్షణ స్పందన పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉమ్మల లచ్చిరెడ్డి, ఉమ్మల కొమ్మిరెడ్డి, ఉమ్మల జాపిన్ రెడ్డి, చిప్పల శ్రీనివాస్ రెడ్డి, పెనునల్లి రవి కుమార్, బైట గోపాల్ రావు, ఉమ్మల రాజి రెడ్డి, కోర్సా దాసు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎండిఏ అనుమతులు నిల్.. అక్రమ నిర్మాణాలు ఫుల్..?






- రేవంత్ సర్కార్ లో ఎటుచూసినా కరప్షన్ కమిషనర్లు
- నాగారం మున్సిపల్ మూడవ వార్డులో అనుమతులు లేకుండా భారీ షెడ్లు నిర్మాణాలు..
- అడ్డదారిలో మున్సిపల్ పర్మిషన్ ఫుల్
- రూ. కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి పక్కదోవ పట్టిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..
- హైడ్రా వచ్చినా.. కొత్త జీవోలు ఇచ్చినా.. డోంట్ కేర్ అంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- అక్రమ బారీ షెడ్ నిర్మాణాలపై అడ్డుకోని కమిషనర్ భాస్కర్ రెడ్డి
- రాంపల్లి షెడ్ అక్రమ నిర్మాణానికి అధికారుల సహకారం ఫుల్...

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26

నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతున్నా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు. నాగారం మున్సిపల్ లో ఎక్కడ చూసినా సరే మున్సిపల్ అనుమతులు లేకుండా అంతస్తులు వెలుస్తున్నాయి. ఇక కమర్షియల్ కాంప్లెక్స్ లు, షెడ్ల నిర్మాణాలకు నాగారం మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించుకోవచ్చా? కేవలం టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు ఉంటే చాలు ఎంతటి నిర్మాణానికైనా అనుమతి లేకుండానే నిర్మించుకోవచ్చు అన్న విమర్శలు కలిగిస్తున్నాయి. గత నెల రోజులుగా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అక్రమ కట్టడాలపై స్థానికులతో పాటు పత్రికల్లో ప్రతిరోజు ఆధారంతో కథనాలు ప్రచురితమవుతున్నా.. చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్ మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది.తను వచ్చిన తర్వాత ఆయన కనుసన్నుల్లోనే అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే నాగారం మున్సిపల్ పరిధిలో రాంపల్లి నుంచి చర్లపల్లి మెయిన్ రోడ్ లో అక్రమ బారీ షెడ్ నిర్మాణాలు సాగిస్తున్న.. వాటిపై మున్సిపల్ కమిషనర్ కు పిర్యాధులు అందుతున్న నేటికీ కూల్చివేతలు ప్రారంభించకపోవడంపై అనేక రకాలుగా చర్చలు జరుగుతున్నాయి. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి మూడో వార్డులో అక్రమ షెడ్డు నిర్మాణాలు నిర్మిస్తున్న.. మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న వారిపై ఏ స్థాయిలో ప్రేమ ఉందోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతేకాదు అక్రమంగా అదనపు అంతస్తులతో నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులు మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తున్న వారిని కూడా అనేక రకాలుగా భయభ్రాంతులకు గురిచేస్తూ అంతా మా ఇష్టం అన్నట్లుగా వివరిస్తున్నట్లు స్థానికులు భయపడుతున్నారు. ఏకంగా లక్షల్లో మున్సిపల్ శాఖ ఆదాయానికి గండిపడుతున్న స్పందించి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్ మాత్రం పట్టించుకోకపోవడంతో స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాల భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## గజ్వేల్ లో ఘనంగా సంచార జాతుల రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనలు:





మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26

గజ్వేల్ నగరంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాంగణంలో ఆదివారం రోజున వివిధ సంచార జాతుల రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనలు సామాజిక సమరసతా వేదిక మరియు విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు మరియు ప్రాంత కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి, సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతిని, విలువలను తరతరాలుగా అందించే సంచార జాతుల కళా ప్రదర్శనలు గజ్వేల్ కేంద్రంగా రాష్ట్రంలోనే మొదటిసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. వివిధ వర్గాలకు, ఆశ్రిత కులాలకు కుల చరిత్రలు చెప్పే జీవనం గడిపే విముక్త సంచార జాతుల వారి కళలు సమాజ చైతన్యానికి ఉపయోగపడ్డాయని, వాటిని ముందు తరాల వారికి తెలిపే విధంగా ఒక గొప్ప కార్యక్రమం గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఈ అవకాశం లభించడం నిజంగా ఆనందదాయకమన్నారు. విద్యార్థులు, యువత అలాగే వృద్ధులు కుటుంబ సమేతంగా హాజరై ఈ సంచార జాతుల కళా ప్రదర్శన తిలకించటం జరిగిందన్నారు. సంచార జాతుల జీవన విధానంపై ఒక పుస్తకం పాఠకులకు అందించాలన్నదే మా ఆలోచన అని అన్నారు. పురాతన కాలం నుండి భారతదేశ ఉపనిషత్తులు, మహాభారతం, భాగవతం, రామాయణం లోని విలువలను గ్రామీణ ప్రాంతం అలాగే పట్టణ ప్రాంత ప్రజలకు వారి కళల ద్వారా అందిస్తూ, సమాజాన్ని జాగృతం చేయడం వలనే ఇప్పటికి భారత ప్రజలు విలువలకు ప్రాణం ఇవ్వడానికి ముఖ్య కారణమని దీనికి సంచార జాతుల యొక్క కృషి ఎనలేనిది అన్నారు. భారతదేశ స్వతంత్ర సంగ్రామ పోరాటంలో వారి కృషి మరువలేనిదని, ప్రజలను జాగృతం చేస్తూ స్వావలంబన, సంస్కృతి, ఆత్మగౌరవం కోసం ప్రజలు నిలబడేలా చేస్తూ, దేశం స్వతంత్ర ఫలాలు అనుభవించేలా చేయడంలో వారి పాత్ర కొనియాడదగినదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమ ఉద్దేశం సంచార జాతులను ఒక వేదికపై తీసుకురావడం. వారి యొక్క జీవన సంస్కృతిని ప్రజలకు తెలియపరచడం అదేవిధంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వానికి చేర్చడం. అలాగే వారి జీవనశైలిని రాబోయే తరాలకు అందించడం. కులాల మధ్య అంతరాలు తగ్గించడం తద్వారా సమభావనను పెంపొందించడం.ఈ సందర్భంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 32 సంచార జాతుల కళా ప్రదర్శనలు చూపర్లను అమితంగా ఆకట్టుకున్నాయి. వారి కళా ప్రదర్శన పిల్లల నుంచి పెద్దల దాకా ఆద్యంతం కన్నుల పండుగగా జరిగింది. దీనిలో హిందూ, హెూలీయ దాసరి, గుర్రపు వారు, బైండ్ల వారు, పంబాల, మాల జంగం, దొమ్మర, పూసల, మేదరి, నక్కల వారు, పోతరాజు వేశదారులు, వంశ రాజులు, గంగిరెద్దులవారు, దక్కలి వారు, వీరభద్రీయులు, జోషి నందివారు, సాధనసురులు, బుడగ జంగాలు, బుడబుక్కల వారు, వడ్డెర వారు, మందులవారు, సన్నాయి వారు, పెద్దమ్మల వారు, హరిదాసులు, కాటికాపల వారు, బహురూపుల వారు, పగటివేషాలు వారు, బాలసంత వారు తదితరుల కళా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి ప్రధాన కార్యదర్శి చిరంజీవి, సామాజిక సమరసతా వేదిక తెలంగాణ ప్రాంత మహిళ కన్వీనర్ కరెడ్ల రుక్మిణి , డాక్టర్ మంద సాయినాథ్ రెడ్డి, డాక్టర్ మీలా శ్రీధర్, డాక్టర్ సాయ నాగేందర్, వివిధ కళాబృందాల సభ్యులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అంబేద్కర్ నగర్ లో గొంతేలమ్మ జాతర వేడుకలు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని దొంతికుంట గ్రామంలో గ్రామదేవత గొంతేలమ్మ జాతర మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఈ గొంతెలమ్మ జాతర 20 రోజులు పూజలు జరిపించి 21వ రోజు ఊరేగిస్తారు. ఇవాళ ఆదివారం చివరి రోజు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మధ్యాహ్న వేళ అన్నదానం ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి దొంతుకుంట గ్రామ పెద్దలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని అంగరంగ వైభవంగా పండుగ జరిపించారు.



# పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్

- వినూత్నంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్
- ఇప్పటికి 2000 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు
- మొత్తం 10వేల మందికి పరీక్షలు చేయాలని నిర్ణయం
- క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**

నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు.. క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు.




నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి, కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్లే ఫర్ పింక్ ప్రధాన ఉద్దేశమిదీ..క్యాన్సర్ చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండేలా, వీలైనంత తక్కువ ఖర్చుతో అందించేలా, అంతర్జాతీయ స్థాయి చికిత్స ప్రమాణాలు పాటించేలా చేసే ఉద్దేశంతో, దాని గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పై హెల్త్ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సలకు సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్, అత్యాధునిక టెక్నాలజీలు, రోగి ఆధారిత విధానాలు పాటిస్తున్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన ఆంకాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన ఫలితాలపై దృష్టితో ప్రతి ఒక్క రోగికీ అందుబాటులోనే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్‌పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు.

# మండల్ క్రికెట్ ప్రీమియం లీగ్ గెలుపొందిన ఎం ఎస్ డి ఎర్రవల్లి టీం

- రన్నర్ గా దామరకుంట టీం
- బహుమతులు అందజేసిన ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**



మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో మండల క్రికెట్ ప్రీమియం లీగ్, గత వారం రోజులుగా మొత్తం ఆరు టీములు ఆడి, ఆదివారం రోజు ఎర్రవల్లి కృష్ణ ఎం ఎస్ డి టీమ్ మరియు దామరకుంట శరత్ టీమ్ ఫైనల్లోకి చేరడం జరిగింది. ఈ ఆదివారం రోజున ఈ రెండు జట్లు తలపడి ఎర్రవల్లి కృష్ణ టీం ఫైనల్లో విజయం సాధించడం జరిగింది. అలాగే దామరకుంట శరత్ టీమ్ రన్నరప్ గా నిలవడం జరిగింది. విజేతలుగా నిలిచిన విన్నర్ మరియు రన్నర్ టీమ్ కి బహుమతులు అందించడానికి జగదేవపూర్ మండల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు వచ్చి గెలిచిన రెండు జట్లను ప్రశంసించి, ఇలాగే యువత క్రీడలు ఆడుతూ ప్రతి ఒక్కరు కీడా స్ఫూర్తిని కాపాడలని మాట్లాడి, బహుమతులు అందజేశారు. మొదటి మరియు రెండో బహుమతి మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోర్స్ కరుణాకర్ రెడ్డి ఇవ్వడం జరిగింది. అలాగే విజేతలకు మెమోంటోలు (కప్) జెడ్పిటిసి ఎంబరి మంగమ్మ రామచంద్రం ఇవ్వడం జరిగింది. టోర్నీ నిర్వాహకులు మార్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ఎం ఎస్ డి కృష్ణ మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నీలో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి ధన్యవాదాలు అని చెప్పి ఇలాంటి మరిన్ని టోర్నమెంట్లు పెట్టి యువతలో క్రీడ స్ఫూర్తిని నింపుతానని చెప్పాడు. ఇతర క్రీడాకారులు మాట్లాడుతూ ఎం ఎస్ డి కృష్ణ ఈ టోర్నీని నిర్వహించి ఎంతో రసవతరంగా జరిపినందుకు ఎం ఎస్ డి కృష్ణ మరియు అతని టీమ్ కి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పడం జరిగింది.... ఎర్రవల్లి క్రీడాకారులు పొట్టేళ్ల ప్రభాకర్ శేఖర్ ఎస్పీ పరశురామ్ కనకరాజు కుంట స్వామి, శ్రీను. కొంతం స్వామి, నారనీ రాజు, వేణు జగదీష్, గణేష్, వెంకటస్వామి పాల్గొనడం జరిగింది.

# శ్రీ చైతన్య స్కూల్ సీజ్ విద్యార్థుల భవిష్యత్తు అయోమయమ్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**

శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. "సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు చెప్పాలి ౹ ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. "ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు. "ప్రశాంతి , అక్రమ నిర్మాణాలపై చూపే కఠినత్వం విద్యార్థులపై చూపొద్దు. స్కూల్ భవనం కూలిపోలేదు, కానీ మీ నిర్లక్ష్యంతో పిల్లల ఆశలు మాత్రం కూలిపోతున్నాయి. పిల్లల భవిష్యత్తును అధికారుల అజాగ్రత్తకు బలిచేయొద్దు ౹ వెంటనే చర్య తీసుకోండి!

# గుంతల రోడ్లపై బిఆర్ఎస్ నేతల నిరసన : కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గుంతలు పడి, వర్షపు నీరు నిలిచిపోయి అధ్వానంగా మారిన రోడ్లపై బిఆర్ఎస్ నేతలు ఆదివారం నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గోతులతో సెల్ఫీ కార్యక్రమం చేపట్టారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, రెండేళ్ల పాలనలో రోడ్లపై కనీసం మట్టి కూడా పోయలేదని బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. గ్రామీణ జాతీయ రహదారుల దుస్థితి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రజా పాలనను గాలికి వదిలేసి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తక్షణమే రోడ్లు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో ఢిల్లీ

హలో మాల.. చలో ఢిల్లీ.. కరపత్రం ఆవిష్కరణ కరత్రాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**



హలో మాల.. చలో ఢిల్లీ.. కరపత్రం ఆవిష్కరణ కరత్రాన్ని జాతీయ మాల మహానాడు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు అధ్యక్షతన నవంబర్ 26న జరిగే చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభకు సంబందించిన కరపత్ర ఆవిష్కరణనను ఆదివారం మేడ్చల్ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి చేతుల మీదుగా వారి నివాసంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి సమిష్టి భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసర మండల అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్, జాతీయ మాల మహానాడు సంఘం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు అరిగే నాగరాజు, ఆర్ జీ కె కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాట రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాయ్ రాజు, మాల సంఘం సీనియర్ నాయకులు దిలీప్, మోతె రాజేంద్ర ప్రసాద్, యువ నాయకులు ప్రవీణ్, కేవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి విద్యుత్ గాయానికి కారణమైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘాల ఐక్య కార్యాచరణ రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**



గజ్వేల్ మండలం కోమటిబండ ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న మన్విక్ అనే విద్యార్థి విద్యుత్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లిన విషయం తెలుసు కున్న చిప్పల యాదగిరి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి మరియు సందబోయిన ఎల్లయ్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి విద్యార్థి సుంచు మన్విక్ తండ్రి స్వామిని కలసి పాఠశాల విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయులు పెడుతున్న ఇబ్బందులు అన్నీ అడిగి తెలుసుకోవడం జరిగింది. ముగ్గురు ఉపాధ్యాయులు ఆయాలు అటెండర్ లు ఉండి కూడ చదువుకునే చిన్న చిన్న పిల్లలచేత శక్తికి మించిన పనులు చేపిస్తున్నారు అని తెలపడం జరిగింది యాదగిరి మాట్లాడుతూ మంచి విద్యను బోధించి రేపటి భవిష్యత్తు సూర్యులు గా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుంది అని అన్నారు. అలాగే ఈ ఘటనకు కారణమైన ఆ ఉపాధ్యాయుని పై కఠిన చర్యలు తీసుకోవాలని రేపు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉబ్బని ఆంజనేయులు మరియు ఎస్ ఎఫ్ ఐ నాయకులు ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి

- పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 26**

రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలనే విక్రయించి మద్దతు ధర పొందాలని ములుగు మండల పిఏసి చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ములుగు, క్షీరాసాగర్, తునికి బొల్లారం, నర్సాపూర్, సింగన్నగూడ, కొట్యాల్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కుక్కల నరేష్ గౌడ్ మాట్లాడుతూ రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర అందించదుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు దళారులు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్, పిఏసిఎస్ డైరెక్టర్లు కొన్యాల శ్రీనివాస్ రెడ్డి, రాములు గౌడ్, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, వాజిద్, మహేందర్, మల్లేష్, నరసింహారెడ్డి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ సీఈవో రమేష్ బాబు, రైతుల పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com